Nijam Cheputam 1st pg:main page 1.qxd 04-May-25 5:34 AM Page 1

నిజం చెప్తాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట ఆదివారం 4 - 5 - 2025 ఎడిటర్: కామళ్ల కాంతయ్య సంపుటి: 4 సంచిక : 62 పేజీలు: 4 వెల: రూ.1/-







## పాక్‌పై భారత్ మరో ఆర్థిక

# దాడి

## దిగుమతులపై పూర్తి నిషేధం విధింపు

న్యూఢిల్లీ,మే3 :దేశ భద్రతను దృష్టిలో ఉంచుకుని, పాకిస్థాన్‌పై ఆర్థికంగా ఒత్తిడి తెచ్చేందుకు భారత ప్రభుత్వం పాక్ దిగుమతులపై నిషేధం విధించింది. ఈ నిషేధం విదేశీ వాణిజ్య విధానం 2023లో భాగంగా కొత్త నిబంధనగా చేర్చబడింది. దీనిలో భాగంగా, పాకిస్థాన్ నుంచి ఉత్పత్తులు దిగుమతి చేసుకునే లైసెన్సులను రద్దు చేయడం, ఎలాంటి సరుకుల ప్రవేశానికి అనుమతి ఇవ్వకపోవడం వంటి చర్యలు తీసుకున్నారు. ఈ నిషేధంతో పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం పడే అవకాశముంది. భారత ప్రభుత్వం ఈ చర్యను అంతర్జాతీయ వేదికలపై కూడా న్యాయబద్ధంగా నిలబెట్టే ప్రయత్నం చేయనుంది. ఉగ్రవాదంపై సోరులో ఇది ఒకటని తెలిపారు.

- అంగోలా అధ్యక్షుడితో ఢిల్లీలో ప్రధాని మోదీ భేటీ
- సంయుక్త మీడియా సమావేశంలో పహల్గామ్ దాడి ప్రస్తావన
- ఉగ్రవాదంపై నిర్ణయాత్మక చర్యలకు కట్టుబడి ఉన్నామని వెల్లడి
- భారత్ పోరాటానికి అంగోలా మద్దతుకు కృతజ్ఞతలు
- ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ప్రమాదమని ఉద్ఘాటన



## పహల్గామ్ దాడి.. ఉగ్రవాదంపై

# మోదీ మరోసారి కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ,: ఉగ్రవాదం, దానికి మద్దతునిస్తున్న శక్తులపై అత్యంత కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి భారత్ సంపూర్ణంగా కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం మానవాళికి పెను ముప్పు అని అభివర్ణించారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ఢిల్లీలో జరిగిన ద్వైపాక్షిక చర్చల అనంతరం ఏర్పాటు చేసిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ ఈ ప్రకటన చేశారు. ఇటీవల జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి ఘటనను ప్రధాని ఈ సందర్భంగా ప్రస్తావించారు. సరిహద్దు ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా ప్రభుత్వం మద్దతు ఇవ్వడం పట్ల మోదీ కృతజ్ఞతలు తెలిపారు. "ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద శత్రువు. దీనిని ఎదుర్కోవడానికి మేం సిద్ధంగా ఉన్నాం. ఉగ్రవాదులు, వారికి అండగా నిలిచే వారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకునేందుకు మేం పూర్తిగా కట్టుబడి ఉన్నాం" అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. భారత్, అంగోలా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, అంతర్జాతీయ అంశాలపై ఇరువురు నేతలు చర్చలు జరిపారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.



## మళ్లీ ఆలస్యం.. ఎయిర్ ఇండియా సేవలపై..

# సుప్రియా సూలే అసహనం

ఢిల్లీ,: దేశీయ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా పై ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే మరోసారి అసహనం వ్యక్తం చేశారు. ఎయిర్ ఇండియా విమానాలు సమయానికి రావట్లేదని ఇటీవలే ఆమె ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి అలాంటి పరిస్థితే ఎదురైంది. శుక్రవారం రాత్రి తాను ప్రయాణించాల్సిన విమానం దాదాపు గంటకుపైగా ఆలస్యమైనట్లు తెలిపింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. 'ఎయిర్ ఇండియా విమానం మరోసారి ఆలస్యమైంది. రాత్రి 10:30 గంటలకు విమానం రావాల్సి ఉంది. అయితే గంట ఆలస్యమైంది (11:30 గంటలకు). ఆ తర్వాత రాత్రి 11:45 గంటలకు వచ్చింది. ఎప్పుడో ఒకసారి ఇలా జరగడం లేదు. ప్రతీసారీ ఇలానే విమానాలు ఆలస్యమవుతున్నాయి.

హైదరాబాద్,మే3 : ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్లే హైదరాబాద్‌లో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ఆలస్యమైందని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హిమాయత్ నగర్ ఆదర్శ బస్తీలో పౌరసరఫరాల దుకాణం 602లో లబ్ధిదారులకు సన్న బియ్యం ఆయన సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం నారాయణగూడ గాంధీ కుటీర్ వద్ద సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. భారతదేశంలో మొదటిసారి ధనవంతుడు, పేదవాడు అనే తేడా లేకుండా.. అందరూ సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది పండగ నుంచి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని..



## ఎమ్మెల్సీ ఎన్నికల కొడ్‌తో

# ఆలస్యం

సన్నం బియ్యం పంపిణీపై మంత్రి పొన్నం వెల్లడి
హిమాయత్ నగర్‌లో బియ్యం పంపిణీ ప్రారంభించిన మంత్రి

- తప్పు జరిగితే సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి
- ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వొద్దని ఇంజనీర్లకు మంత్రి సూచన
- చిన్న ఫిర్యాదు వచ్చినా ఊరుకునేది లేదని హెచ్చరిక...

హైదరాబాద్,: నిరుపేదలకు గూడు కల్పించాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకొచ్చిందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పథకం కింద పేదలకు మాత్రమే లబ్ధి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. ఇందులో ఎలాంటి పొరపాట్లకు, తప్పులకు తావు ఉండొద్దని ఇంజనీర్లకు సూచించారు. ఆ బాధ్యతను ఇంజనీర్లపైనే పెడుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయితే ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు న్యాక్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి ఈ వ్యాఖ్యలు చేశారు. న్యాక్ లో 390 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం న్యాక్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. రిజిస్ట్రేషన్ల శాఖలో పదోన్నతి పొందిన వారికి ఆర్డర్ కాపీలను అందజేశారు.



## ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి

# సంచలన వ్యాఖ్యలు



## నేనింతే...క్లారిటీ ఇస్తున్న

# మీనాక్షి

హైదరాబాద్, మే 3,: రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ నేతలకు మింగుడుపడటం లేదు. ఆమె భిన్నమైన నేత. గతంలో మాదిరిగా ఇన్ ఛార్జులుగా వ్యవహరించిన వారి తరహా కాదు. మీనాక్షి నటరాజన్ రూటే సపరేటు. పార్టీని బలోపేతం చేయడమే మీనాక్షి ముందున్న లక్ష్యం. అందుకోసం ఆమె ఏ నిర్ణయమైనా తీసుకుంటారు. మొహమాటాలు లేవు. తనకు అప్పగించిన బాధ్యతను పకడ్బందీగా పూర్తి చేయడమే ఆమె కర్తవ్యం.

## హామీలను విస్మరించిన

# కాంగ్రెస్ ప్రభుత్వం

## కులగణన అంతా తప్పుల తడక వ్యవహారం

## - మండిపడ్డ ఎంపి డికె అరుణ



మహబూబ్‌నగర్,మే3 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీలు కూడా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకు బీజేపీ ప్రభు త్వం పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుడు కులగణన అని విమర్శించారు. కేవలం ఎన్నికల కోసమే కులగణన అనే మాట మాట్లాడారని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయిందని ఎంపీ డీకే అరుణ విమర్శించారు. మొట్టమొదటి కులగణన 1931లో జరిగిందని ఎంపీ డీకే అరుణ గుర్తుచేశారు. ముస్లింలని బీసీ జాబితాలో చేర్చడం అంటే నిజమైన బీసీలను మోసం చేయడమేనని అన్నారు. 2026లో డీ లిమి-టె-షన్‌కి వెళ్తున్నామని అన్నారు. బీసీలు, ఓసీలకు నిజమైన న్యాయం చేసేది కేవలం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రమేనని చెప్పారు. జనగణనతో పాటు- కులగణన చేయడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఒక గొప్ప సంకల్పమని అన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా ప్రతి ఒక పేద కుటు-ంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరారు.

హైదరాబాద్, మే 3,: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడైన కేసీఆర్‌పై సూటిగా ప్రశ్నలు సంధించారు. ప్రతిపక్ష నాయకుడిగా అన్ని సౌకర్యాలు, హోదాలు కల్పించినప్పటికీ, ఆయన బాధ్యతలను నిర్వర్తించకుండా ఫాంహౌస్‌లో విశ్రాంతి తీసుకోవడం ఎందుకని రేవంత్ ప్రశ్నించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షం బలంగా, చురుకుగా ఉండాలని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. కేసీఆర్ ప్రజల సమస్యలపై గొంతు వినిపించకపోవడం, సభలో చురుకైన పాత్ర పోషించకపోవడం పట్ల రేవంత్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ తన వ్యాఖ్యల్లో ప్రతిపక్ష నాయకుడి బాధ్యతలను గుర్తు చేస్తూ, ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు నాయకులు వారి దగ్గరకు వెళ్లి సమస్యలను అర్థం చేసుకోవాలని సూచించారు.



## రేవంత్ లక్ష్యం

# ఏమిటే..?

# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన డిండి విద్యార్థులు

**- విద్యార్థులను అభినందించిన మండల విద్యాధికారి ఇస్లావత్ గోపీనాయక్**

డిండి మే03, నిజంచెపుతాం :పదవ తరగతి పరీక్ష ఫలితాలు డిండి మండలంలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించినట్లు మండల విద్యాధికారి ఇస్లావత్ గోపి నాయక్ తెలిపారు మండలంలో మొత్తం 399 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 374 మంది ఉత్తీర్ణులు అయినట్లు తెలిపారు మండల కేంద్రంలోని గురుకులబాలికల పాఠశాలలో 81 మంది విద్యార్థినులకు 81 మంది ఉత్తీర్ణులైనట్లు శాంతి 540 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచినట్టు ప్రిన్సిపాల్ శిరీష తెలిపారు ఆదర్శ పాఠశాలలో 96 మంది విద్యార్థులకు 91 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టు ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి తెలిపారు డిండి మండల టాపర్ గా ఆదర్శ పాఠశాల విద్యార్థినిలు ఆర్గన కీర్తి 549 / 600 మార్కులు సాధించినట్లు ఎండి ఫాతిమా 541/600 మార్కులు




సాధించినట్లు తెలిపారు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 23 మంది విద్యార్థులకు 21 మంది ఉత్తీర్ణులైనట్లు ఆర్ నవీత 490 మార్కులు సాధించినట్లు ఎస్ఓ గంజిలక్ష్మి తెలిపారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 47 విద్యార్థులు పరీక్షలు రాయగా 42 మంది ఉత్తీర్ణులైనట్టు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

# టీఎస్ఈఈయూ 327 యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

మునుగోడు మే 03 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 327 యూనియన్ మునుగోడు సెక్షన్ లీడర్ పెరుమాల్ల నరసింహ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.విద్యుత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఐఎన్టియుసి, తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డిస్కాం ప్రెసిడెంట్ ఏం సురేష్ కుమార్ పాల్గొని యూనియన్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు..విద్యుత్ కార్మికులు ఆర్టిజన్లు ఎదుర్కొంటున్న సమస్యలు సాధన కోసం 327 యూనియన్ పని చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు యూనియన్ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.నల్గొండ డివిజన్ ప్రెసిడెంట్ కే సమ్మిరెడ్డి,సెక్రటరీ పాండు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకరయ్య,సెక్షన్ లీడర్ పెరుమాళ్ళ నరసింహ, సిహెచ్ నాగయ్య




స్వామి రెడ్డి ,వెంకటరమణ భిక్షమయ్య,ముత్యం, వరప్రసాద్ , మోహన్ రెడ్డి,అనిల్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు...

# ఇందిరమ్మ ఇండ్లకు ఎలాంటి అవకతకలు జరగకుండా ఉండాలి: సురిగి చలపతి

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా నిరుపేదలను పారదర్శకంగా ఎంపిక చేయాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతిసిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఈదుల కంటి కైలాస్ ప్రభుత్వాన్ని కోరారు ఇందిరమ్మ పథకంలో ఇల్లు ట్రాక్టర్లు కార్లు కలిగిన వారికి కాకుండా నిరుపేదలని ఎంపిక చేయాలని 600 స్క్వేర్ ఫీట్స్ నిబంధన తొలగించి బేస్మెంట్లు రేకుల ఇల్లు నిర్మించుకున్న వాళ్లకి పునర్నిర్మానం చేసుకొనుటకు అవకాశం ఇవ్వాలని కోరారు చీకటిమామిడి గ్రామంలో మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసినా అనంతరం జరిగిన సిపిఐ గ్రామ శాఖ మహాసభలో వారు పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో పార్టీని బలోపేతం చేయడానికి తమ వంతు కృషి చేయాలని అన్నారు నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే కమ్యూనిస్టు పార్టీలో ప్రజలు చేరి పార్టీ నిర్మాణానికి పనిచేయాలని అన్నారు మాసభలో గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల కల్పన పై చర్చ జరిగిందన్నారు ఈ మహాసభలో సిపిఐ



గ్రామ శాఖ కార్యదర్శి సహాయ కార్యదర్శి ఏర్కొండ యాదయ్య, కార్యవర్గ సభ్యులుగా ఏర్కొండ నాగేషు, చింతల రమేష్, పేర్కొన్న రాకేష్, చింతల వెంకటయ్య, మేడి చంద్రయ్య, పాలకూరి కాటమయ్య, పుల్కారాం రాములు, టీ సైదులు పాల్గొన్నారు...

# ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వలిగొండ మే 3 (నిజం చెపుతాం)

మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసింహ చారి శనివారం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శిలు మారోజు నరసింహాచారి, సుద్దాల సాయికుమార్ సంయుక్తంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమంలో యువకులను సమీకరించి వీరోచితమైన పోరాటం చేసిన ఏకైక యువజన సంఘం ఏఐవైఎఫ్ భగత్ సింగ్ స్ఫూర్తిని నింపుకొని నేటికీ అనేకమైన ఉద్యమాలు చేస్తూ విద్య, వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని సమగ్ర యువజన విధానం కోసం ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ యాక్ట్ ను రూపొందించి అమలు చేయాలని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని దేశ వ్యాప్తంగా




ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని ఏ ఐ వై ఎఫ్ పోరాటాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూష శివ, చంద్రమౌళి, పూడూరు నరేష్ బాలగోని మచ్చగిరి, ఎంగేజ్ ప్రశాంత్, ఉయ్యాల మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు

# ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

మోటకొండూరు: మే 03(నిజం చెపుతాం) మోటకొండూరు మండల కేంద్రంలో అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా మోటకొండూర్ మండల్ శేషయనగర్ అంబేద్కర్ చౌరస్తాలో శనివారం రోజు ఏ.ఐ.వై.ఎఫ్ మండల అధ్యక్షులు కార్యదర్శులు బొలగాని అశోక్, బీరకాయల మధు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణా రాష్ట్రంలో యువత మద్యం బానిసై యువత గంజాయి డ్రగ్స్ కు అలవాటు పడి సమాజాన్ని గంజాయి డ్రగ్స్ వ్యాపారులు గంజాయి అమ్మకాదారులను అదుపులకు తీసుకొని కఠినంగా శిక్షించి యువతను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాము, అదేవిధంగా మోటకొండూరు మండల కేంద్రంలో ఆరోగ్య కేంద్రం 50 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలని డాక్టర్ 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆస్పత్రిలో సరైన మందులు సరఫరా లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని డాక్టర్లు అందుబాటులో ఉండేటట్టు



చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు,గొట్టిపాముల సునీల్,ఏ.ఐ.వై.ఎఫ్ మండల ఉపాధ్యక్షులు జివికలపల్లి పాండు,ఎండి.గుంశి గట్టి కొప్పుల శ్రీధర్,గడ్డం శీను,బొట్ల అశోక్,బోళ్ల నరసింహ,క్రాంతి నాంపల్లి నరసింహ,కాంభోజు రమేష్,కిష్టయ్య సిద్ది నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# లిఫ్టుపై పడి యువకుని దివిస్ ఉద్యోగి దుర్మరణం

చౌటుప్పల్,మే 3 (నిజం చెపుతాం): లిఫ్ట్ పై పడి దివీస్ ఫార్మా కంపెనీ ఉద్యోగి మృతి చెందిన సంఘటన చౌటుప్పల్ మున్సిపాలిటీలో చోటు చేసుకుంది. చౌటుప్పల్ సిఐ జి.మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సిరిగిరి శ్రీరామ్ మూర్తి(39) అతని భార్య సిరిగిరి ప్రశాంతిలు ఇద్దరి పిల్లలతో కలిసి బతుదెరువు నిమిత్తం గత 15 సంవత్సరాలు నుండి చౌటుప్పల్ కు వచ్చి స్థానిక సుందరయ్య కాలనీలో నివాసం ఉంటూ,దివిస్ ఫార్మా కంపెనీలో ప్రైవేటు ఉద్యోగం చేయుచున్నాడు. ఎండాకాలం



పిల్లలకు స్కూలు సెలవులు రావడంతో అతని భార్య,పిల్లలు వారం రోజుల క్రితం తల్లి ఇంటికి తిమిడితపాడు గ్రామం ఇరుకులం మండలం బాపట్ల జిల్లా ఏపీకి వెళ్లారు.అయితే అమరనేని రమేష్ తేదీ 02.0 5 2025 నాడు రాత్రి సుమారు 11:55 నిమిషాలకు సిరిగిరి శ్రీ రామ్ మూర్తి భార్య ప్రశాంతికి ఫోన్ చేసి నీ భర్త శ్రీరామ్ మూర్తి తేదీ 02.05 2025 రాత్రి సుమారు 8:30 నిమిషాల సమయంలో వాళ్ళ ఇంటికి భోజనానికి పిలవగా వెళ్లి భోజనం చేసి తిరిగి మా ఇంటికి వెళ్లడానికి రాత్రి సుమారు 10:00 గంటల సమయంలో బయటకు వెళ్ళినాడు అని,రామ్ మూర్తి ఇంట్లోంచి బయటకు వెళ్ళగానే ఏదో పెద్ద శబ్దం వచ్చినట్లు వినిపించి అమర్నేని రమేష్ బయటకు వచ్చి చూడగా వాళ్ళు నాలుగో అంతస్తు నందు లిఫ్టు పైకి రావడానికి బటన్ నొక్కి లెఫ్ట్ పైకి వచ్చినది అనుకొని లిఫ్ట్ డోరు బలవంతంగా తెరిచి కాలు పెట్టగా లిఫ్టు పైన రామ్ మూర్తి పడి కాళ్లకు మరియు తలకు,ఇతర శరీర భాగాలకు బలమైన గాయాలు కావడం చూసి రమేష్ చుట్టుపక్కల వారి సహాయంతోరామ్ మూర్తిని దివిస్ కంపెనీ అంబులెన్స్ ద్వారా చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించగా అక్కడ రాత్రి 11:55 నిమిషాలకు పరీక్షించిన డ్యూటీ డాక్టర్ అప్పటికే అతను చనిపోయినట్లు నిర్ధారించారని తెలిపారు.మృతుని భార్య ప్రశాంతి శనివారం రోజు వచ్చి చూడగా నా భర్త ప్రమాదవశత్తు లెఫ్ట్ లో పడి బలమైన గాయాలు కావడంతో చనిపోయినాడని,నా భర్త ప్రమాదవశాత్తు లిఫ్ట్ పై జారిపోయి మరణించినాడు.నాకు ఎటువంటి అనుమానం లేదు. కావున ఇట్టి విషయంపై విచారణ జరిపి తగిన చర్య తీసుకోగలరని కోరారని సిఐ తెలిపారు.

# తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రవేశాలకుదరఖాస్తుల ఆహ్వానం

డిండి మే 3 నిజంచెపుతాం : దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రవేశాలకు 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కోసం పదవ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డి.నారాయణరెడ్డి తెలిపారు. ప్రథమ సంవత్సరానికి తరగతుల వారిగా ఎంపీసీలో 40 సీట్లు, బైపీసీలో 40 సీట్లు, సీఈసీలో 40 సీట్లు, ఎంఈసి లో 40 సీట్లు భర్తీ చేస్తామని తెలిపారు తేదీ 05-05-2025 నుండి 20-5-2025 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన, సువిశాలమైన తరగతి గదులు, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు, డిజిటల్ విద్యాబోధన ,ఆహ్లాదకరమైన వాతావరణం, పి ఎం శ్రీ లో భాగంగా విద్యా విహారయాత్రలు, ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ , సుదూర ప్రాంత విద్యార్థినిలకు హాస్టల్ వసతికల్పించబడుతుందని




విద్యార్థులుసంబంధిత సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# హెచ్ఎండిఏ నిధులతో లక్కారంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**- ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**

చౌటుప్పల్ మే 3 (నిజం చెపుతాం)చౌటుప్పల్ మున్సిపల్ పరిధి 8 వ వార్డు లక్కారంలో హెచ్ఎండిఏ నిధులతో మంజూరు అయిన సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య శనివారం ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఎలాంటి సమస్య అయినా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో దశలవారీగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.ప్రస్తుతం ఈ వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు రాకుండా మిషన్ భగీరథ పథకం ద్వారా చౌటుప్పల్ మున్సిపాలిటీకి ఎక్కువ నీటిని తరలించేందుకు సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్,స్థానిక మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్,షాది ఖానా చైర్మన్ ఎండి కరీం,మాజీ సర్పంచ్ పాశం సంజయ్ బాబు,కంచరకుంట్ల



రాంరెడ్డి,గుండెబోయిన రవికుమార్,లందగిరి భీమయ్య,గుండెబోయిన నరసింహ్మా,ఐలయ్య,పాశం శ్రీను,లందగిరి యాదయ్య,బద్రి బాలరాజు,ఎర్ర శంకర్,రేఖ మల్లేష్,ఏజాష్ పాషా,ఆమదాల సత్యనారాయణ,పాలెం సుమన్ గౌడ్,దొమ్మాటి దయాకర్ రెడ్డి,గోపబోయిన మహేష్ యాదవ్,కామిశెట్టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపాక గ్రామాల్లో ఉచిత కంటి వైద్య శిబిరం




సంస్థాన్ నారాయణపురం,మే03,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండలం పరిధిలోని పుట్టపాక గ్రామంలో క్రియేటర్ సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఫౌండర్ సామల భాస్కర్,పుట్టపాక పద్మశాలి సంఘం అధ్యక్షులు గజం హనుమంతు,కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో గ్లోబల్ కంటి హాస్పిటల్ చౌటుప్పల్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడినది.గ్రామ ప్రజలకు డాక్టర్ రాజు చే ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి,హాస్పిటల్ నిర్వాహకులు శ్రీకాంత్ గారిచే అవసరమైన వారికి 50 శాతం సబ్సిడీతో కంటి అద్దాలు ఇవ్వడం జరిగినది.క్రియేటర్ సోషల్ ట్రస్ట్ ఫౌండర్ సామల భాస్కర్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగినదని కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి తన యొక్క అంబులెన్స్ ద్వారా వారిని తీసుకెళ్లి కంటి ఆపరేషన్ కొరకు సహకరిస్తామని తెలియజేస్తూ,ఈ యొక్క ఉచిత వైద్య శిబిరం గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని తెలియజేశారు.ఈయొక్క కార్యక్రమంలో పుట్టపాక పద్మశాలి సంఘం కార్యవర్గం ఉపాధ్యక్షులు పానుగంటి వెంకట్రావు,కోశాధికారి అయిటిపాముల శంకర్,కార్యవర్గ సభ్యులు కోడి శివరాములు,గజం రమేష్,వాసం మహేష్,తడక వెంకటేశ్వర్లు,కొలను శంకర్,గుండు చంద్రకళ,తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

ఆలేరు మే 3 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ద్వారకా నగర్ లో మార్గం లక్ష్మి మరణించడం జరిగింది.వారి కుటుంబానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ సహకారంతో 50 కిలోల బియ్యం శనివారం నాడు ఆలేరు బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,మాజీ ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ,మాజీ వార్డు మెంబర్ జింకల రామకృష్ణ యాదవ్,4వ వార్డు బి.ఆర్.ఎస్ అధ్యక్షులు సీసా సత్తయ్య,బి.ఆర్.ఎస్ యువజన నాయకులు బీజని మధు కుమార్,కూతటి అంజన్ కుమార్,ఎండీ.ఫయాజ్,చిట్టిమల్ల వెంకటేష్,గట్టు శ్రీనివాస్,రుద్రవేణి మహేష్ కాసులబాధ శశిప్రితం (బన్నీ) తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్లు రికవరీ చేసి అప్పగించిన నారాయణపురం ఎస్ఐ జె జగన్



సంస్థాన్ నారాయణపురం,మే03,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం సెల్ఫోన్లను పోగొట్టుకున్న వ్యక్తులు నారాయణపురం పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇవ్వగా వాటిని సి ఈ ఐ ఆర్ లో ట్రాకింగ్ చేసి మొత్తం 11 సెల్ ఫోన్లను రికవరీ చేసి పోగొట్టుకున్న వ్యక్తులకు నారాయణపురం పోలీస్ స్టేషన్ ఎస్సై జగన్ ఆధ్వర్యంలో అప్పగించడం జరిగింది.ఈ సందర్భంగా సెల్ఫోన్లను పోగొట్టుకున్నటువంటి వ్యక్తులు తిరిగి తమ ఫోన్లను పొందినందుకు ఎస్సై జగన్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సిఐటియు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్



ఆలేరు మే 3 (నిజం చెపుతాం) కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ ప్రభుత్వాన్ని డిమాచేస్తూ మీ 20 తారీఖున జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.శనివారం నాడు ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి మరియు ఎస్వి కిరాణం అండ్ జనరల్ స్టోర్,సముద్ర ల శ్రీనివాస్,శ్రీ సాయిరాం ఎలక్ట్రికల్ షాప్,రాములు ల గ్రామీణ అమాలి సారాజుపేట ఏఈఓ నాగార్జున కి గొలనుకొండ రజితకి సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని అన్నారు.కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోటులను ముందుకు తెచ్చింది అన్నారు.వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలతో లేబర్ కోర్టుల అమలు ఐదు సంవత్సరాల ఆలస్యమైన ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తుందని అన్నారు.సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టిందని అన్నారు.సామాన్యులపై భారాలు మూపి కార్పొరేట్ గుత్త సంస్థలకు పెట్టుబడిదారులకు వేలకోట్ల రైతులు ప్రకటించిందని అన్నారు.ఉపాధి నిరుద్యోగం అల్ప అధిక ధరలు ఆకలి అసమానతలు ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా ఈ సమస్యలు మరింత తీవ్ర రూపం దాల్చే ఆర్థిక విధానాలను విచక్షణ రహితంగా అమలు చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టినందుకే భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేన్లు 2025 మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయి.ఈ సారవధిక సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం సంపూర్ణ మద్దతును ప్రకటించింది సమ్మె రోజున గ్రామీణ బందుకు ఎస్కేయం పిలుపునిచ్చిందని అన్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గం మే విరువైన జరిగే సమ్మెకు సమయత్వం కావాలని సందడిత అసంఘటిత రంగ కార్మికులు ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు ఉద్యోగులందరూ ఈ సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వడ్డేమాన్ బాలరాజు,అంగన్వాడీ హాయ రుద్రవీణ,సరిత,ఆలేరు బజార్ అమాలి కార్మికులు అంగిరేకుల సత్యం,నరసింహులు,గ్రామీణామాలి శిరబోయిన,రామనర్సయ్య మహేందర్,గ్రామీణామాలి,గొరవకొండ ఆంజనేయులు,బైరపాక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బీచ్ ప్లాంటేషన్ చేపట్టేందుకు రంగం సిద్ధం...

**- కాకినాడ జిల్లా తీరరేఖ వెంబడి గుర్తించిన ఖాళీ భూములలో వర్షాలు ప్రారంభమైయ్యేలోపు పెద్ద ఎత్తున బీచ్ ప్లాంటేషన్ చేపట్టేందుకు రంగం సిద్దం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు.**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మే 3 :- శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి డిఎఫ్ఓ, పాడా ప్రోజెక్ట్ డైరెక్టర్, కాకినాడ రూరల్, యు. కొత్తపల్లి, తొండంగి తహాశిల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, కాకినాడ జిల్లా తీరంలో ప్రతిపాదించిన బీచ్ ప్లాంటేషన్ ప్రణాళిక పై చర్చించి ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ తీరానికి తుఫానుల నుండి రక్షణ కల్పించడంతో బాటు, సుందరీకరణ, ఆదాయ కల్పన, టూరిజం ప్రొమోషన్ లక్ష్యాలుగా అందుబాటులో ఉన్న ఖాళీ భూముల్లో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పెద్ద ఎత్తున మొక్కలు నాటి సంరక్షించే కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఇందుకు తొలి దశగా కాకినాడ రూరల్ మండల్ తీరంలోని నేమాం, తమ్మవరం, యు. కొత్తపల్లి మండలంలో కొమరగిరి, తొండంగి మండలం లోని ఒంటిమామిడి, గొల్లముసలయ్యపేట, వేమవరం వద్ద సుమారు 70 ఎకరాల తీర భూములను గుర్తించడం జరిగిందన్నారు. ఈ భూములలో నాటేందుకు అనువైన వృక్ష జాతులకు చెందిన లక్ష మొక్కల సాప్లింగ్ లను వర్షాలు ప్రారంభానికి ముందే సిద్దం చేయాలని డిఎఫ్ఓ ను కోరారు. అలాగే ఉపాది హామీ పథకం ద్వారా మొక్కలు నాటే పనులను మండల తీర్మానాలతో చేపట్టేందుకు ఈ నెల 15వ తేదీ లోపు శాంక్షన్ లు పూర్తి చేయాలని డ్వామా అదికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ డి.రవీంద్రనాథరెడ్డి, పాడా ప్రోజెక్ట్ డైరక్టర్ ఎ.చైత్ర వర్షిణి, కాకినాడ రూరల్, యు. కొత్తపల్లి, తొండంగి తహసీల్దార్లు పాల్గొన్నారు.

# బాలలు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలి






**- జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయాధికార సంస్థ సెక్రటరీ వి.రజని**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 03 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా భగత్ సింగ్ నగర్ లో గల బాల భవన్ నందు జరిగిన కార్యక్రమం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది.ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా జిల్లా సీనియర్ జడ్జి హాజరయ్యి మాట్లాడారు. బాల భవన్ సమ్మర్ క్యాంపు విద్యార్థులతో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని మోటార్ వెహికల్ చట్టం గురించి వివరించారు, లైంగిక వేధింపులకు గాను పోక్సో చట్టం ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయి అని తెలియజేశారు. అదే విధంగా నేటి సమాజం లో బాల్య వివాహాల నిరోధక చట్టం పట్ల అవగాహన కల్గి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది. మరియు ఆర్ టి ఈ 2009 విద్యా హక్కు చట్టం ప్రకారం ఉచిత విద్య ను సద్వినియోగం చేసుకోవాలి ,బాలల చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు సంప్రదించాలని, అదే విధంగా 18 సం,, లోపు బాల బాలికలకు ఇతరత్ర న్యాయ పరమైన సమస్యల పట్ల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరుపున ఎటువంటి ఫీజు చెల్లించకుండా ఉచిత న్యాయ సహాయం ను పొందాలని టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించాలని తెలియజేశారు కార్యక్రమం లో భాగంగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ వి.రజనీ, బాల భవన్ సూపరింటెండెంట్ లావణ్య, సిబ్బంది న్యాయవాదులు ఉత్తరయ్య, కృష్ణయ్య,మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# హత్య కేసులో ముగ్గురు ముద్దాయిల అరెస్ట్...



కాకినాడ జిల్లా గొల్లప్రోలు నిజం బ్యూరో( రామరాజు) మే 3:కత్తిపూడి-కాకినాడ హైవే బైపాస్ చేబ్రోలు కల్వర్టు వద్ద పంట బోదిలో గుర్తు తెలియని వ్యక్తి హత్య కేసులో ముగ్గురు ముద్దాయిలను పోలీసులు అరెస్ట్ చేశారు. సుమారు 35-40 సంవత్సరాల వయస్సు గల మగ శవం గాయాలతో కుళ్ళిన స్థితిలో గుర్తించడం జరిగింది.చేబ్రోలు విఆర్ఓ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదుచేసి, పిఠాపురం సిఐ జి. శ్రీనివాస్ ధర్యాప్తు చేసి సాంకేతికత సాయంతో దర్యాప్తు చేసి నిందితులను గుర్తించారు.గత నెల 28న అనకాపల్లి జిల్లా ఎలమంచిలి టౌన్ పోలీస్ స్టేషన్లో నమోదైన మిస్సింగ్ కేసుపై పరిశీలించగా, శవం ధర్మవరం ప్రాంతానికి చెందిన తంగిళ్ళ లోవరాజుగా గుర్తించబడింది. అతని భార్య శ్యామల, భర్త బంధువు అయిన మోహన్ కుమార్ తో అక్రమ సంబంధానికి భర్త అడ్డంకిగా భావించి పథకం ప్రకారం మోహన్ కుమార్ స్నేహితుడు అయిన గంగాధర్ తో ముగ్గురు కలిసి లోవరాజును హత్య చేసి శవాన్ని చేబ్రోలు హైవే వద్ద పడవేసినట్టు దర్యాప్తులో తేలింది. ముగ్గురు నిందితులు మాడెం మోహన్ కుమార్,తంగేళ్ళ శ్యామల,బళ్ళా గంగాధర రావు అరెస్ట్ చేసి,ఒక కారు స్వాధీనం చేసుకున్నారు. వీరిని న్యాయస్థానం నందు హాజరు పరుస్తున్నారని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు.హత్య కేసును ఛేదించిన పిఠాపురం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్సై ఎన్. రామకృష్ణ,దర్యాప్తు బృందాన్ని ఎస్పీ అభినందించినారు.

# సీతారాముల ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలలో బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల( నిజం చెపుతాం) కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గౌడపాలెంలోని సీతారాముల ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వెంకట అప్పలాచార్యులు,బండాత్మకూరు రమాకాంత్ శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి సుప్రభాతం, పంచామృత స్నపన ,విశేష హారతులు, శాంతి కల్యాణం,మంత్రపుష్పం పూజలు నిర్వహించారు. శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు పూజలలో పాల్గొని సీతారాములను దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏమినేని శంకర్,సురేష్ ,మాడా శ్రీనివాసరావు,మునిపల్లె చిన్న,నక్కల వెంకటస్వామి, షేక్ బాజి ,సూరినేని మురళీకృష్ణ, నరాల పున్నయ్య,వీర బ్రహ్మయ్య,మాడా బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారులి

# బగళాముఖి అమ్మవారి తిరునాల మహోత్సవంలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు



బాపట్ల( నిజం చెప్పుతాం)పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ బగళాముఖి అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవ సందర్భంగా ఈ రోజు శ్రీ బగళాముఖి అమ్మవారి ప్రాచీన బంగారు ఆభరణములను చందోలు స్టేట్ బ్యాంకు నుండి శోభా యాత్రగా తీసుకువచ్చారు. ప్రాచీన బంగారు ఆభరణములతో శ్రీ బగళాముఖి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్రహౌర్మహౌాజు.హాఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు

# మీడియా ఎప్పుడూ ప్రజల పక్షమే...

**- పత్రిక స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకొని**
**- ఏపీయూడబ్ల్యూజే అనుబంధ ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో**
**- సీనియర్ విలేకరి ఈనాడు ప్రసాద్‌కు ఘన సన్మానం**
**- ఆర్ వి ఎస్ సి వి ఎస్ హై స్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటడం**



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మే:03చిలకలూరిపేట: ప్రజాస్వామ్య మనుగడకు నాలుగోవ స్తంభంగా నిలిచే పత్రికలు, మీడియాకు అందులో పనిచేసే జర్నలిస్టులకు స్వేచ్ఛ అవసరమని ఆర్‌వీఎస్ సీవీఎస్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉప్పలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే అనుబంధ ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు, సీనియర్ నటుడు వంకాయలపాటి ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉప్పలపాటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసాద్ ఈనాడు దినపత్రికలో అత్యధిక కాలం పనిచేసి అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లటానికి దోహదపడ్డారని, ఇటీవల నటనలో రాష్ట్ర ప్రభుత్వ కందుకూరి పురస్కారం కూడా అందుకున్నారని, అటువంటిని మహోన్నత వ్యక్తిని ఎంచుకొని సన్మానం చేయడం సముచిత నిర్ణయమన్నారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో విధినిర్వహణ చేయడం జర్నలిస్టులకే సాధ్యమని అన్నారు. తీవ్రమైన ఒత్తిళ్ళ నడుమ విధి నిర్వహణ చేస్తున్న జర్నలిస్టులకు స్వేచ్ఛ అవసరమని తెలిపారు. మీడియా ఎల్లప్పుడూ ప్రజల పక్షమే ఉండాలని, ఆదే అత్యంత ప్రాధాన్యత అని వెల్లడించారు. కార్యక్రమంలో పాల్గొన్న మరో అతిధి కళాశాల ప్రిన్సిపాల్ ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలపట్ల, సమాజంపట్ల బాధ్యతతో వ్యవహరించాలన్నారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించే జర్నలిస్టులకు గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అడపా అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈనాడు ప్రసాద్‌గా సుపరిచితుడైన ప్రసాద్‌ను సన్మానించుకోవడం తమకు గర్వంగా ఉందని, ఆయన మార్గదర్శకత్వంలో సూచనలు అందుకొని క్లబ్ సభ్యులు పయణించాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథులు, క్లబ్ సభ్యులు కలిసి ఆర్ వి ఎస్ సి వి ఎస్ హై స్కూల్ ఆవరణంలో మొక్కలు నాటటం జరిగింది .కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలి, కొండపాటి రమేష్, పెనుమల మనోహర్, మర్రిపూడి వాసు, నరసింహ శ్రీకాంత్, కొచ్చర్ల చందు, నాదెండ్ల సుందరబాబు, రావిపాటి రాజా, తదితరులు ఉన్నారు.

# బీసీ ఆజాది ఫెడరేషన్ మే 5 నుంచి రాష్ట్రవ్యాప్త యాత్రకు సన్నాహక సమావేశం



**- బీసీ ఆజాది పల్లెబాట మేమెంతో మాకు అంత.**
**- బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ , జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్.**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మే 3: జయశంకర్ భూపాలపల్లి కేంద్ర లో బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు , మే 5 నుంచి రాష్ట్ర వ్యాప్త యాత్రకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొన విధంగా సన్నాహక సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్ మాట్లాడుతూ. ఈ నెల 5 నుంచి ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి నుంచి బీసీల విముక్తి కోసం దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని, తెలంగాణలో 42% రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని, 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న బీసీ మేలుకోలుపు యాత్రను విజయవంతం చేయాలని సూచించారు. బీసీల హక్కుల కోసం, బీసీల విముక్తి కోసం బీసీలు సంఘటితమై పోరాటం చేయాలని, బీసీల హక్కుల కోసం ఎంతటి పోరాటానికైన సిద్ధమని అన్నారు, గతంలో వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలో కుల గణన కోసం అమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలకు తెగించి పోరాటం చేసి కుల గణన సాధించామని అదేవిధంగా ఢిల్లీలో బీసీ ఆజాది ఆధ్వర్యంలో దేశవ్యాప్త కుల గణన కోసం పోరాటం చేసి సాధించామని, అలాగే దేశ వ్యాప్త పోరాటం కోసం అన్ని పార్టీల మద్దతును కూడగడుతున్నామని, దేశవ్యాప్తంగా ప్రజల మద్దతుతో బీసీల పోరాటాన్ని బలోపేతం చేస్తామని తద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి బీసీలకు ఆజాదిని సాధిస్తామని బీసీ కులగణన సాధిస్తామని, స్వతంత్ర భారత దేశంలో నిరాదరణకు గురవుతున్న బీసీల హక్కులను సాధించడానికి తమ పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో చిలుక సమ్మయ్య టేకుమట్ల అధ్యక్షులు , ఉమర్ అలీ బీసీ ఆజాది నాయకులు , బండి రాజు తదితరులు పాల్గొన్నారు.

# చెల్పూర్ లో రూ. 5 కోట్లతో మోడ్రన్ బస్టాండ్



-

**స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**

జయశంకర్ భూపాలపల్లి, గణపురం (నిజం చెపుతాం) మే 3: జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీలో ఎన్నో సంవత్సరాలుగా బస్టాండ్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రత్యేక దృష్టి సారించడంతో జెన్కో సౌజన్యంతో నూతన బస్టాండ్ ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. ఈ మేరకు శనివారం కేటీపీపీ సీఈ శ్రీ ప్రకాష్ తో స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రెండు ఎకరాల్లో మోడ్రన్ బస్ స్టాప్ నిర్మించేందుకు సిఎండి ఆఫీసుకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు రిప్రెంటేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. బస్టాండ్ కు రెండు ఎకరాలు కేటాయించాల్సిందిగా కోరడం జరిగిందని గత మూడు నెలల క్రితమే జెన్కొ నుండి రూ.5కోట్ల సిఎస్సార్ నిధులు కేటాయించడం జరిగిందన్నారు. టెండర్లు పూర్తిచేసి 60 గుంటల్లో బస్టాండ్ నిర్మాణానికి శిలాఫలకం వేసి త్వరలోనే ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రు లు పొన్నం ప్రభాకర్,దుద్దుల శ్రీధర్ బాబుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్నట్లు వారు తెలిపారు. బస్టాండ్ నిర్మాణానికి డబ్బులు తక్కువ పడితే తన నిధుల నుండి కేటాయించి మోడ్రన్ బస్టాండ్ నిర్మించడం జరుగుతుందన్నారు. జెన్కో యాజమాన్యానికి ప్రభుత్వానికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కొమురయ్య,నాయకులు కొత్త వెంకన్న,లక్కం రాములు,కావటి రవి,సూరినేని సంపత్ రావు, పిన్నింటి మాధవరావు,కాల్వ రాంరెడ్డి,తోట సంతోష్,జకినపెల్లి బిక్షపతి,నాగరాజు,బీరెల్లి నరేష్ కంచర్ల కుమార్,కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్,కారోబార్ వేణు, జెన్కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ ఆహార పదార్థాల మీద అవగాహన సదస్సు

**- సీసీఐ రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమిరెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 03 (నిజం చెపుతాం)కుత్బుల్లాపూర్ మండలం, గాజుల రామారం, చిత్తారమ్మ దేవాలయం, అడబాల బాంకెట్ హాల్ లో కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా (సి.సి.ఐ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏవి రావు గారి అధ్యక్షతన అగ్ మార్క్ అధికారుల సహకారంతో కల్తీ ఆహార పదార్థాల మీద అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ సిసిఐ ఉపాధ్యక్షులు డాక్టర్ చదలవాడ హరిబాబు, సిసిఐ రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమ్ రెడ్డి హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రీజినల్ అగ్మార్క్ ల్యాబ్ రెటరీ, గుంటూరు నుండి చీఫ్ కెమిస్ట్ సుభాషిని, జూనియర్ కెమిస్ట్ రమావత్ కుసుమకుమారి విచ్చేసి ప్రత్యక్షంగా ఆహార పదార్థాలు అయినా పసుపు, నూనె, తేనే, కారం, మసాలా దినుసులు మొదలైన వంటకు ఉపయోగించే ఆహార పదార్థాలు ఎలా కలుషితం చేస్తున్నారో ప్రత్యక్షంగా ప్రయోగం ద్వారా చేసి చూపించారు. కాబట్టి ప్రతి ఒక్కరూ కలుషిత ఆహార పదార్థాల మీద అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏవి రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఐఎస్ఐ, ఎఫ్ఎస్ఎఐ లైసెన్సు కలిగిన, అగ్మార్క్ గుర్తు కలిగిన వస్తువుల్ని ఉపయోగించాలని తద్వారా మోసాలకు చెక్కు పెట్టచ్చని తెలిపారు. జాతీయ ఉపాధ్యక్షులు హరిబాబు మాట్లాడుతూ అత్యధికంగా మరియు ఎక్కువ కల్తీ జరుగుతున్నది నీరు, బంగారం అని అంతేకాకుండా బంగారంకు బరువు, నాణ్యత పెరగడం కోసం టిరిడిఎం అనే బ్రెస్ట్ క్యాన్సర్ ని కలిగించే విష పదార్థాలను వాడుతున్నారని వినియోగదారులు







బి. ఐ. ఎస్ స్టాండర్డ్స్ కలిగిన వస్తువులను కొనుగోలు చేయాలని సభాముఖంగా తెలిపారు. మామిడి భీమ్ రెడ్డి మాట్లాడుతూ లక్షలు పోసి పెంచి పోషిస్తున్న ప్రైవేటు వ్యవస్థను వదిలి ప్రభుత్వ వ్యవస్థల వైపు తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కళాశాలలలో చేరాలని దోపిడీదారుల నుంచి మనం కాపాడుకోవడానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ మాదిరిగా మన రాష్ట్రంలో కూడా ప్రతి ప్రభుత్వ అధికారి తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివేలాగా జీవో జారీ చేయాలని తెలిపారు. అంతేకాకుండా ప్రైవేట్ వ్యవస్థలను మానండి... ప్రభుత్వ వ్యవస్థల్లో చేరండి... పారదర్శకానికి, జవాబుదారీతనానికి ప్రాణం పోయండి... ఓ... వినియోగదారుడా మేలుకో... ఈ దోపిడీ సమాజాన్ని ప్రశ్నించు... అని ప్రసంగించారు. అలాగే ఈ కార్యక్రమంలో ఇటీవల పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఈ సభ ద్వారా శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ మెంబర్ నాట్కో సంఘాల వైస్ చైర్మన్ డి గోపాల నారాయణ, సిసిఐ జాతీయ ఎగ్జిక్యూటివ్ సీనియర్ మెంబర్ శివ పార్వతి, సిసిఐ జాతీయ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ హరిప్రియ రెడ్డి, రెడ్ క్రాస్ పాటర్న్ మెంబర్ మరియు పారిశ్రామికవేత్త డివి గోపాలకృష్ణ, సిసిఐ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ మాజీద్, స్థానిక మాజీ కౌన్సిలర్ కృష్ణ, ఠాగూర్ విద్యాసంస్థల అధినేత సాయికుమార్, సీసీఐ రాష్ట్ర సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర సిసిఐ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు యాదమ్మ, భాగ్యలక్ష్మి, భారతి మరియు వారి స్ట్రాంగ్ మహిళా మండలి బృందం, జోనల్ నాయకులు లక్ష్మమ్మ, బేగం షహనా ఖాన్, గల్లా వినయ్ కిషోర్, పి ఈ రవికుమార్, నారాయణరావు, రామచంద్రరావు, వీరబాబు, సత్య, వెంకటేష్,జి రాజేష్, అశోక్, కిషోర్, నగేష్, భాస్కర్ మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- చెక్ బౌన్స్ కేసుల ప్రత్యేక లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి**
**- 05/05/2025 నుండి 19/05/2025 వరకు ప్రత్యేక లోకాదాలత్ జరుగును.**
**- 09/06/2025 నుండి 14/06/2025 నేషనల్ లోక్ అదాలత్ జరుగును.**
**- శ్రీమతి ఎమ్.ఆర్ సునీత, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వనపర్తి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 03 (నిజం చెపుతాం)బ్యాంకు వారు, ఫైనాన్స్ సంస్థలు మరియు ఇతరులు, కోర్టులలో వేసిన చెక్కు బౌన్స్ కేసుల పరిష్కారం కొరకు ప్రత్యేక లోక్ అదాలత్ 09.06.2025 నుండి 14.06.2025 వరకు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా 05.05.2025 నుంచి 19.05.2025 వరకు ముందస్తు లోక్



అదాలత్ జిల్లా లోని అన్ని కోర్టు లలో నిర్వహించడం జరుగుతుంది అని, కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని ఎం. ఆర్. సునీత జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, వనపర్తి ఒక ప్రకటనలో తెలియజేసారు. పై ప్రత్యేక లోక్ అదాలత్ లలో ఇరువర్గాలు కానీ కేసులలో ఉన్న ఏ ఒక్క వ్యక్తి గాని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించి మేము కేసును రాజీ పరుచుకోవాలని కోరుకుంటున్నాము అని తెలియజేస్తే న్యాయ సేవా అధికార సంస్థ వారికి సంబంధించిన కేసు వివరాలు తెలుసుకొని వారి కేసును ఏ కోర్టులో ఉన్న జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకు తెప్పించుకొని ఆ కేసులలో ఉన్న ఇరవర్గాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకి పిలిపించి ఇరువర్గాల సమక్షంలో మరియు వారి న్యాయవాదుల సమక్షంలో లేదా మధ్యవర్తిత్వము నిర్వహించి వారికి ఆమోదయోగ్యమైన పరిష్కారము కనుగొనడానికి ప్రయత్నం చేసి ఇరువురి సమక్షంలో రాజీ వివరాలను రాతపూర్వకంగా రాసి ఇరు వర్గాలకి అవార్డు రూపంలో కేసు పూర్తయినట్టుగా అవార్డు కాపీని తక్షణమే అందజేసేట్టుగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కృషి చేస్తుందని తెలియజేశారు. పై ప్రత్యేక లోకదాలతులలో ఎవరైనా కక్షిదారులు డబ్బులు పూర్తిగా చెల్లించాటానికి సిద్ధంగా లేకపోయినట్లయితే కేసు వేసిన వ్యక్తిని ఒప్పించి కొన్ని వాయిదాలలో చెక్ అమౌంట్ చెల్లించే విధంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన మధ్యవర్తులు కృషి చేస్తారని, కావున చెక్కు బౌన్స్ కేసుల ప్రత్యేక లోకాదాలత్ లని పై తేదీలలో సద్వినియోగం చేసుకోవాలి అని కక్షిదారులకు విజ్ఞప్తి చేశారు.

# అయ్యా! ఎస్పీ గారు పర్యావరణాన్ని కాపాడండి

**- శబ్ద కాలుష్యం నుండి ప్రజలను కాపాడండి.**
**- మానుకోట పట్టణంలో మోత మోగిస్తున్న సైరన్ లు.**
**- విపరీతమైన శబ్ద కాలుష్య వినాశనానికి ఉపయోగి స్తున్న చైనా సైరన్లు.**
**- రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించ లేని పరిస్థితి నెలకొంటుందా?.**
**- మానుకోట పట్టణంలో ఐస్ క్రీమ్ అమ్మే బండ్లు సుమారు 100కు పైగా తిరుగుతున్నాయి.**
**-వీటికి అమర్చిన సైరన్లు చైనా వి కావటం వల్ల పెద్ద శబ్దాలను సృష్టిస్తూ శబ్ద కాలుష్యానికి విపరీతమైన నష్టం కలగజేస్తున్నాయి.**
**- మానుకోట పట్టణంలో రెండు ఐస్ క్రీమ్ ప్రాడక్ట్స్ తయారు చేసే కంపెనీలు ఉ న్నాయి.**
**- వీటి అమ్మకం దారులు రిక్షాల మీద ఐస్ క్రీమ్ బాక్స్ లు పెట్టి వాడవాడలా చైనా హారన్స్ మోగిస్తూ విపరీతమైన శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్నారు.**
**- పట్టణంలో సుమారు 100 వరకు అటు పాత బజారులో ఇటు కొత్త బజారులో తిరుగుతూ విపరీతమైన చైనా హారన్స్ కంటిన్యూగా మోగిస్తూ ప్రజల ఏకాగ్రతకు కూడా ఆటంకం కలిగిస్తున్నారు.**
**- ఇకపోతే వ్యాపారం చేసే ప్రతి ఒక్కరూ (వాడవాడల తిరిగి అమ్మేవారు) తమ తమ వ్యాపారాలను రికార్డింగ్ చేసి మైకుల ద్వారా వినిపిస్తూ శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్నారు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చు %శీ%3, (నిజం న్యూస్).మహబూబాబాద్ పట్టణంలో ఐస్ క్రీమ్ అమ్మే బండ్లు చైనా హార్న్ పెట్టి వాడవాడల ఐస్ క్రీములు అమ్మడానికి ఈ హారన్స్ విపరీతమైన శబ్దాలు చేసుకుంటూ శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్నారు. ఒక్క ఐస్ క్రీమ్ అమ్మే వారే కాదు, కూరగాయలు అమ్మే బండ్లు, పాత సామాన్లు కొంటాం అనే వారు, పండ్లు అమ్మేవారు, వివిధ రకాల వ్యాపారం చేసే వ్యాపారస్తులు వాడవాడలా తిరిగి అమ్మేవారు, కొనేవారు ఇలా ద్విచక్ర వాహనాలపై, తోపుడు బండ్లపై, మినీ ట్రక్కులలో వ్యాపారం చేసేవారు తమ వ్యాపారానికి సంబంధించిన విషయాన్ని క్యాసెట్ లలో పొందుపరిచి వాటిని మైకుల ద్వారా వినిపిస్తూ వాడవాడలా తిరుగుతూ అమ్ముతుంటారు. ఒకవైపు శాస్త్రవేత్తలు ఓజోన్ పొర దెబ్బతింటుంది అని ప్రకటనల మీద ప్రకటన లు ఇస్తుంటే వీరు విపరీతమైన శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్నారు. రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు దొరకకపోవచ్చని ఇప్పటినుండే శాస్త్రవేత్తలు తమ సందేహా%ఓ%ను వెళ్లబుచ్చుతున్నారు. ఒక దిక్కు వాహనాలు వదిలే పొగ, ఆ వాహనాల సైరన్ మో తల తో ఒక ప్రక్క శబ్ద కాలుష్యం అవుతుంటే, వాటికి తోడు ఈ వ్యాపారుల సైరన్లతో శబ్ద కాలుష్యానికి తీవ్ర అవరోధం



కలుగుతుంది. అంతెందుకు "పాయింట్లుకు జిప్పు లు వేసేవారు" కూడా మైకుల ద్వారానే ప్రచారాన్ని చేస్తున్నారు. ఈ విధమైన ప్రచారాలు ఇలాగే కొనసాగితే రాబోయే కాలంలో రాబోయే తరానికి మంచి గాలే కానీ, నీరే కానీ అందించలేదని వాస్తవం. అయ్యా జిల్లా ఎస్పీ గారు ఈ మైకుల ప్రచారాన్ని నియంత్రించాలని ప్రజలు కోరు తున్నారు. రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలని, మనిషికి ప్రాణవాయువు అనే గాలి లేకపోతే మనుగడ కష్టమవుతుందని శాస్త్రవేత్తలు పదే పదే చెబుతున్నారు. వారు వ్యాపారాలు చేసుకోవద్దనే హక్కు మనకు లేకపోవచ్చు, వారు మైకుల ద్వారా హార్న్ కొడుతూ, శబ్ద కాలుష్యానికి పాల్పడకుండా ఆపవచ్చు. ఈ మధ్యకాలంలో ఒక జిల్లాలోని ఎస్పై సైలెన్సర్స్ లేని వాహనాలు విపరీతమైన శబ్ద కాలుష్యానికి పాల్పడుతుంటే వాటిని ఆపి సైరన్స్ లన్నిటిని పీకి బుల్డోజర్ తో తొక్కించాడు. ఈ విషయంగా జిల్లా ఎస్పీ గారు వీటిపై ఒకసారి తమ దృష్టిని కేంద్రీకరించాలని ప్రజలు కోరుతున్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ప్రభుత్వం ఆదుకోవాలి...

**కాయలన్నీ రాలి పోయాయి.**
**- మామిడి తోటే మా జీవనాధారం.**
**- తనను ప్రభుత్వం ఆదుకోవాలని తేజావత్ రామ్ కిషన్ నాయక్ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నా డు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 3, (నిజం న్యూస్).డోర్నకల్ నియోజకవర్గంలోని సిరోలు మండలం, కలెక్టర్ తండాకు చెందిన గిరిజన రైతు ఇటీవల కురిసిన గాలి,వానకు తన మూడు ఎకరాల మామిడి తోట లోని మామిడికాయలన్నీ రాలిపోయాయని తేజవత్ రామ్ కిషన్ నాయక్ తన ఆవేదనను వ్యక్తపరిచాడు. తనకు తన కుటుంబానికి ఈ మూడు ఎకరాల తోటే జీవనాధారం అని అలాంటి తోట కళ్ళముందే కాయలన్నీ రాలిపోతే చూసి భరించ లేకుండా ఉన్నామని, ప్రభుత్వం తనను తన కుటుంబాన్ని ఆదుకొని సహాయం అందించాలని రామ్ కిషన్ నాయక్ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు. ప్రభుత్వం తనను తన కుటుంబాన్ని ఆదుకోకపోతే తమ బ్రతుకులు చి ద్ర మౌతాయని తమ కుటుంబానికి ఆత్మహత్యే శరణ్యమని కన్నీటి పర్యంతరం అవుతూ ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాడు.

# ఐ.ఏన్.టి.యు.సి.ఆధ్వర్యంలో ఘనంగా మేడే దినోత్సవం వేడుకులు







**- మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిన్న వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల, మే 3/ నిజం చెపుతాం న్యూస్ నేరేడుచర్ల ఐఎన్టీయూసీ ఆధ్యంలో శనివారం మేడే వేడుకులను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఐ ఎన్ టి యు సి జెండా ఆవిష్కరణ చేశారు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి, ఐఎన్టీయూసీ మండల అధ్యక్షుడు నన్నెపంగా శ్రీను, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ళ సురేష్ రెడ్డి, ఈ కార్యక్రమం లో డైరెక్టర్ మచ్చ శ్రీను, మైనార్టీ నాయకుడు ఖాదర్, మాజీ కౌన్సిలర్ రణపంగ నాగయ్య, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షుడు ఇస్తియాక్, మాజీ ఎంపీటీసీ శ్రీరాములు, కొణతం నర్సిరెడ్డి, ఆదిరెడ్డి, రంగారెడ్డి, గంట సైదులు,పొన్నం సుఖేందర్ గౌడ్, పున్నయ్య,రామకృష్ణ, రవీంద్ర %జుఅవతీస్త్రఎ%, వీరబాబు, శేఖర్ సైదులు,శ్రీనివాస్ రిక్షా కార్మిక యూనియన్, ఆటో కార్మిక యూనియన్, హమాలీ యూనియన్, పెయింటర్స్ యూనియన్, తదితరులు పాల్లన్నారు.

# మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**- కరపత్ర ఆవిష్కరణలో సిఐటియు పిలుపు**



మహబూబా బాబాద్ జిల్లా ప్రతినిధి, మే %శీ%3,( నిజం న్యూస్).కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ లు కోరారు . శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో సమ్మె కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్రాల్లో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను దూకుడుగా ముందుకు తీసుకుపోతుందని అలాగే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోళ్లను ఏర్పాటు చేసి కార్మికులను కట్టు బానిసలుగా చేయడం కోసం ప్రయత్నం చేస్తుందని వారు అన్నారు. మోడీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను కోత విధించి సామాన్యులపై భారాలు మోపుతుందని, కార్పొరేట్ గుత్తా సంస్థలకు, పెట్టుబడిదారులకు వేల కోట్ల రూపాయలు రాయితీలు అందజేస్తూ పేద మధ్యతరగతి ప్రజానీకాన్ని మరింత దారిద్రం వైపు తీసుకుని వెళుతుందని వారు తెలిపారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా, కేంద్ర ప్రభుత్వం ఆర్థిక విధానాల వలన ఇవి మరింత తీవ్రతరం అవుతున్నాయని ఈ విధానాలకు వ్యతిరేకంగా భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను కాపాడుకోవడం కోసం కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు అన్నీ కలిసి ఈ నెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నాయని. ఈ సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సంఘటిత, అసంఘటిత పేదలు సవాల్ విసరాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ సమ్మె జయప్రదం కోసం సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుణగంటి రాజన్న, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, సిఐటియు పట్టణ కన్వీనర్ కుంట్ల నాగన్న, చీపిరి యాకయ్య, గౌని వెంకన్న,వరిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



హుజూర్ నగర్ మే 3 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ నియోజకవర్గ, ఐఎన్టీయూసీ శ్రేణులు, ఈరోజు హుజూర్నగర్ పట్టణంలోని ఇందిరా భవన్ లో ఐఎన్టీయూసీ ఆర్భావ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన కేకును, కట్ చేసి కార్మికులతో కలిసి మిఠాయిలు పంచుకున్న రాష్ట్ర ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, ఈ సందర్భంగా మాట్లాడుతూ 1947 మే 3న ఐఎన్టియుసి మహాత్మా గాంధీ జవహర్లాల్ నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో నిర్మాణం చేయబడిందని, నేటికీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో భారతదేశంలో మూడు కోట్ల 90 లక్షల, కార్మిక సభ్యత్వాన్ని కలిగి అతి పెద్ద ట్రేడ్ యూనియన్ గా నిలిచిందని, మన హుజూర్నగర్ నియోజకవర్గంలో కూడా, గౌరవ రాష్ట్ర ఇరిగేషన్ మరియు సివిల్ సప్లై శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి సూచనలతో, ప్రభుత్వ రంగ కార్మిక యూనియన్ను ప్రైవేట్ పరిశ్రమలలో అసంఘటిత రంగాల లో ఐఎన్టీయూసీ అనుబంధంగా యూనియన్లను ఏర్పాటు చేసి కార్మికుల న్యాయమైన డిమాండ్ల కోసం నిరంతరం, శ్రమిస్తున్న యూనియన్ ఐఎన్టీయూసీ అని వారు తెలిపినారు, కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య, మేళ్లచెరువు ముక్కంటి ,పాశం రామరాజు యాదవ్, సలిగంటి జానయ్య, యోహాన్, షేక్ జాన్ సైదా, కస్తాల దిల్లు, లలిత, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు,

# మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగును ప్రోత్సహించాలి

**- జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే. 3, (నిజం న్యూస్).శుక్రవారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి కార్యాలయం లో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న క్షేత్రస్థాయి అధికారుల తో సమావేశంనిర్వహించారు.పిఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా లో ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ తదితర మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. రైతుల ను ఆయిల్ పామ్ , పండ్ల తోటలు, కూరగాయలు, మల్బరీ తదితర మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు కు సమాయత్తం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు ఆయిల్ పామ్,మిరప, పండ్లు, కూరగాయలు తదితర కరపత్రాలను క్షేత్రస్థాయి అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారులు, ఆయిల్ ఫెడ్ , బిందు సేద్య అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 4/5/2025 విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల మే 3 /నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ పందిరి శ్రీనివాస్ శనివారం ఒక -ప్రకటనలో తెలిపారు. నేరేడుచర్ల టౌన్ 1 ఫీడర్ క్రింద రామపురం, మున్సిపాల్ రోడ్డు, గ్రంథాలయం వీధిలో లో వోల్టేజీ సమస్య పరిష్కరించడం కోసం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో నిలిపివేస్తున్నందున వినియోగదారులు సహకరించాలని కోరారు.

# పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ

**- ప్రణవినీ సన్మానిస్తున్న జనసేన నాయకులు.**



నేరేడుచర్ల మే,3/నిజం చెపుతాం న్యూస్ : పదో తరగతి పరీక్షలో ఉత్తమ మార్కులు సాధించిన మండంలోని దిర్శించర్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని దామరచర్ల ప్రణవి నీ శనివారం జనసేన పార్టీ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు రూ. 4వేల నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో సరికొప్పుల విజయలక్ష్మీ, వరమ్మ, రవి, సాయిచరణ్: చందు, శ్రీను, ప్రసాద్, అర్జున్, సామాజిక కార్యకర్త జింకల భాస్కర్, నాగిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# మధ్యవర్తులు అవసరం లేదు.నన్ను నేరుగా వచ్చి కలవచ్చు.సమస్యలు పరిష్కరిస్తాం...

**- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే %శీ%3, (నిజం న్యూస్ ).పోలీస్ శాఖ అనేది ప్రజలకు సేవ చేయడానికి ఉండే సంస్థ. ప్రతి పౌరుడు తమ సమస్యలు, అభ్యర్థనలు, ఫిర్యాదులు నేరుగా పోలీస్ అధికారులకు తెలియజేసే హక్కు కలిగి ఉన్నారు. ఇందులో ఎటువంటి మధ్యవర్తులు, సిఫార్సుదారులు, లేదా ఎలాంటి ఇతర ప్రభావాలు అవసరం లేదఎస్పీ ని కలవడానికి ఎవరైనా నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయానికి రావచ్చు. మేము ప్రజల అసరాలను గౌరవించి, పారదర్శకమైన విధానాలతో స్పందించడానికి కట్టుబడి ఉన్నాము. ఎస్పీ కార్యాలయం ప్రతిరోజూ విధివిధానాల ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ప్రజలు తమ సమస్యలను స్వయంగా చెప్పగలగడం ద్వారా సమస్యల పరిష్కారం త్వరితగతిన జరుగుతుంది.మధ్యవర్తులు లేదా ఇతరులు ప్రజల సమస్యలను తప్పుగా లేదా వక్రీకరించిన విధంగా తెలియజేసే అవకాశం ఉంది. అందువల్ల, ప్రజల సౌకర్యార్థం న్యాయం అందించాలనే ఉద్దేశ్యంతో, ఎవరూ ఎటువంటి భయాందోళన లేకుండా నేరుగా ఎస్పీని కలవచ్చు.పోలీసులు ప్రజల స్నేహితులుగా ఉండే విధంగా వ్యవహరించడమే మా లక్ష్యం.

# కేంద్ర ప్రభుత్వం "కుల గణ"న చేపట్టలాని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం

**- హర్షం వ్యక్తం చేసిన బిజెపి నాయకులు.**



నేరేడుచర్ల, మే 3/నిజం చెపుతాం న్యూస్:కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం జనగణనతో పాటు కులగణన చేపట్టాలని తీసుకున్న కీలక నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం నేరేడుచర్ల బిజేపీ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన కూడలీ వద్ద మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో , సూర్యాపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ సంకలమది సత్యనారాయణ రెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి పాలకవీడు బిజెపి మండల అధ్యక్షుడునర్రి నాయక్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, మెట్టు మధు, తాళ్ల నరేందర్ రెడ్డి, కాలం నాగయ్య, అశోక్, బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు కడారి ఎల్లయ్య, నాగిరెడ్డి, సైదిరెడ్డి, శావయ్య, మోహన్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక అభిషేకాలు

**- అలయ్య పూజారి ఉపేంద్ర శర్మ.**



నేరేడుచర్ల మే 3 /నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీరాముడి జన్మ నక్షత్రం పునర్వస్ నక్షత్రం సందర్భంగా శనివారం ఆలయ పూజారి ఆమంచి ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు చేశారు, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అభిషేకాల అనంతరం దేవతామూర్తులను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు, ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఆలయ ధర్మకర్త రాచకొండనాగమాధవరావు, పులిజాల వెంకటరమణరావు, ఉప్పల కృపాకర్, పొనుగోటి జంగారావు, నిమ్మగడ్డ సుబ్బారావు,కొణతం చిన్న లచ్చిరెడ్డి, కుంకు శ్రీనివాసరావు, జెట్టి వెంకన్న, వెంకటరెడ్డి, రవీందర్ రెడ్డి, చిన్నపల్లి శ్రీనివాస్, కందిబండ రవి, భరత్, కొణతం విజయలక్ష్మి, నిమ్మగడ్డ అన్నపూర్ణ, పొనుగోటి శోభ, నీలిమ, రత్తమ్మ, చైతన్య, కవిత తదితరులు పాల్గొన్నారు.

# శ్రమకు తగిన ఫలితం కోసం పోరాడుదాం

గరిడేపల్లి మే 3 (నిజం చెపుతాం)మంగపురం గ్రామంలో మేడే కార్యక్రమాల్లో భాగంగా సిపిఐ యంయల్ డెమోక్రసీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జెండాను విష్కరించడం జరిగింది. శనివారం రోజు జరిగిన కార్యక్రమం సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య పాల్గొని మాట్లాడుతూ శ్రామిక వర్గం తమ హక్కుల కోసం ఎనిమిది గంటల పని దినం కోసం నినదించిన రోజు మేడే అని తెలియజేశారు. మేడే అమరవీరుల పోరాట స్ఫూర్తితో దేశంలో రాష్ట్రంలో పాలకవర్గ ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలన్నారు. మోడీ ప్రభుత్వం పబ్లిక్ రంగాన్ని సంపన్న వర్గాలకు కట్టబెడుతూ బహుళ జాతి కంపెనీలకు మేలు చేసే విధానం అవలంబిస్తూ సామాన్య ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతోందని, నక్సల్స్ ఏరివేత పేరుతో మధ్య భారతంలో అమాయక ఆదివాసీలపై హత్యాకాండ కొనసాగిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టులతో చర్చలు జరపకుండా కాల్చిచంపడం దుర్మార్గమైన విధానమని అన్నారు. దోపిడి, పీడన, అసమానతలు ఉన్నంతకాలం తిరుగుబాటు ఉంటుందని అది చరిత్ర చెప్పిన సత్యమని తెలియజేశారు. అదేవిధంగా అమరవీరుల త్యాగ నిరతిని కొనియాడుతూ విప్లవ జోహార్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, రైతు కూలి సంఘం నాయకులు గండు వెంకన్న, కోడి సైదులు, కోడి వెంకటేశ్వర్లు, బత్తిని సైదులు, చిన్న వెంకటేశ్వర్లు,నాగరాజు, సీతరాములు, మల్లయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు







**- 21 వేల కోట్ల రూపాయలతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు**

**- అద్భుతమైన మేదస్సుతో సమాజానికి మానవ వనరులను అందించాలన్నదే ఈ స్కూల్స్ ఉద్దేశం**

**- ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు సాన పట్టిన వజ్రాల్లాగా ప్రపంచానికి జ్ఞానాన్ని అందించేవారుగా ఎదుగుతారు**

**- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుతో దేశానికి రోల్ మోడల్గా నిలవనున్న తెలంగాణ**

బోనకల్ మే 3 నిజం చెపుతా%శీ%: బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కదేశం గర్వించే స్థాయిలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసిందని వెల్లడించారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అద్భుతమైన మేదస్సుతో సమాజానికి మానవ వనరులను అందించాలన్నదే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉద్దేశం అన్నారు. సాన పట్టిన వజ్రాల్లాగా తయారుచేసి ప్రపంచానికి జ్ఞానాన్ని అందించే విధంగా విద్యా బుద్ధులు చెప్పే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ని డిజైన్ చేయడం జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వ ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మాదిరిగా దేశంలో ఎక్కడ కూడా ఇలాంటి స్కూల్స్ లేవన్నారు. గత దశాబ్ద కాలంగా బిఆర్ఎస్ కబంధ హస్తాలలో కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధికి దూరమైందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సకల సదుపాయాలతో కూడిన విద్యా, వైద్యం అందించడానికి ముందుకు వెళ్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బ్రాండ్ గా యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసుకొని రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా బోధన అద్భుత ప్రజ్ఞ పాఠావాలతో ప్రపంచంతో పోటీపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని ప్రజా ప్రభుత్వం ప్రకటన చేసినప్పుడు ఇది సాధ్యమేనా? అంటూ టిఆర్ఎస్ హాస్యస్పదం చేసిందని, ఎల్కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని ప్రకటన (టిఆర్ఎస్)మేము చేసినట్లుగానే ఇది కాగితాలకే పరిమితం అవుతుందని టిఆర్ఎస్ భావించిందన్నారు. చిత్తశుద్ధి, సంకల్ప బలంతో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రవ్యాప్తంగా 58 రెసిడెన్షియల్ స్కూల్స్ ను మొదటి సంవత్సరంలోనే మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ రావడంతోహాపిల్లల భవిష్యత్తే మా బాధ్యతగా భావించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యావత్తు మంత్రిమండలి సమిష్టిగా ఆలోచన చేసి అదనంగా మరో 47 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను మంజూరు చేశామని వెల్లడించారు. 21 వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు కాబోతున్నాయని, ఈ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంతో పాటు విద్యార్థులకు క్రికెట్, ఫుట్బాల్ అవుట్డోర్, ఇండోర్ ఆటలకు సంబంధించి క్రీడా ప్రాంగణాలు ఉండే విధంగా దాదాపు 25 ఎకరాల్లో డిజైన్ చేశామని వివరించారు. విద్యార్థులతో పాటు టీచింగ్ స్టాఫ్హాఉండే విధంగా వసతి గృహాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పాఠశాల నిర్వాహణకు సంబంధించి వాటర్, విద్యుత్, సెక్యూరిటీ సిబ్బంది కూడా ఇందులోనే వసతి ఉండేలా డిజైన్ చేశామన్నారు. డిజిటల్ క్లాస్ రూమ్ లు, యాంపీ థియేటర్, సైన్స్ మ్యాథమెటిక్స్ సబ్జెక్టులను అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన చేసే అధ్యాపక బృందాన్ని నియమిస్తామన్నారు. ఈ పాఠశాలలో చేరిన విద్యార్థులు 12వ తరగతి వరకు ఇందులోనే చదివి సానా పట్టిన వజ్రాల్లాగా తయారవుతారని అన్నారు. విద్యార్థులకు శరీర ధారుఢ్యం పెరిగే విధంగా కావలసిన పోషకాహారంతో కూడిన డైట్ను అందించడంతో పాటు మేదో సంపత్తి పెరగడానికి కావలసిన విద్యాబోధన ఉంటుందన్నారు.హాతెలంగాణ ప్రజా ప్రభుత్వ ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ దేశానికి రోల్ మోడల్ గా నిలువబోతాయన్నారు. అన్ని రాష్ట్రాలు తెలంగాణకు వచ్చి ఈ పాఠశాలలను సందర్శించి ఇదే తరహాలో విద్యాబుద్ధులు నేర్పాలనే ఆలోచనతో వారి రాష్ట్రాల్లో పాఠశాలల ఏర్పాటుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రోల్ మోడల్ అవుతాయన్నారు. రాష్ట్ర ప్రజల నుంచి వస్తున్న ప్రతి రూపాయి పోగేసి ప్రజల భవిష్యత్తు కోసం, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడం కోసం ప్రభుత్వం వెచ్చిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శ్రీజ, జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, తాహసిల్దార్ అన్ని శెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రురావత్ రమాదేవి, ఎంఈఓ దామల పుల్లయ్య, ఆర్ ఐ మైథిలి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, జిల్లా యోజన అధ్యక్షులు సాయి, పిసిసి నెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, యువజన నాయకులు జనప్రియ కుమార్, జిల్లా నాయకులు బీపీ నాయక్, గోవిందపురం మాజీ సర్పంచ్ ఉమ్మినేని బాబు, లక్ష్మీపురం మాజీ సర్పంచ్ లక్ష్మీనాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి సుధీర్, వివిధ హోదాల్లో ఉన్న, నాయకులు, అధికారులు అనధికారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- వేసవికాలంలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి**

**- వడగాలులకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలి.**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**




భద్రాచలం మే 3 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున,ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐ డి ఓ సి కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. వడ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల మధ్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు.ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. వడదెబ్బ తగిలిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అధికారు లను ఆదేశించారు. ఎండాకాలంలో నిలిపి ఉన్న వాహనాలలో పిల్లలు పెంపుడు జంతువులను వదల వద్దని, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు వంట నివారించాలని, ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్ ,టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని , చెప్పులు లేకుండా బయట నడవవద్దని అన్నారు.అలాగే చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని, ద్వి చక్రవాహనాల పై సుదూర ప్రయాణాలు చేయకూడదని సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటితో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడు కోవచ్చన్నారు.చర్మం పై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి లేదా 108 కు ఫోన్ చేసి చికిత్స, అవసరమైన మందులు పొందాలని, అందుబాటులో ఉన్నాయని అన్నారు.ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు

## ప్రభుత్వ అభివృద్ధి పనులు చూసి పార్టీ మారిన కార్యకర్తలు, నాయకులు

నిజం చెపుతాం న్యూస్, అనాసాగరం. మే 03 ( తోళ్ల గురునాథం పాలేరు నియోజకవర్గం ప్రతినిధి)ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం అనాసాగరం గ్రామంలో తేదీ.03-05-2025 న సిపిఎం పార్టీ నుండి బొడ్డు జయరాజు, బొడ్డు రాజేష్, బొడ్డు వెంకటేష్, బొడ్డు కృష్ణవేణి, మరియు బిఆర్ఎస్ పార్టీ నుండి బొడ్డు సతీష్, 10 కుటుంబాల సభ్యులు కాంగ్రెస్ పార్టీలో వారి కుటుంబాలతో రాష్ట్ర గృహ నిర్మాణ రెవెన్యూ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తంబూరి దయాకర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా తంబూరి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన కుటుంబాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారిని కంటికి రెప్పలా కాంగ్రెస్ పార్టీ కాపాడుతుందని, కాంగ్రెస్ పార్టీలో చేరిన వారి కుటుంబాలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. మరియు వివిధ పార్టీల నుండి చేరిన నాయకులు, కార్యకర్తలు, మాట్లాడుతూ మా జీవితాంతం పార్టీల జెండాలు మోయటానికే సరిపోయిందని, ఆ పార్టీల వల్ల మాకు ఒరిగింది ఏం లేదని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండు సంవత్సరాలు కావస్తుంది. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రాష్ట్రంలో పేద ప్రజలను వారి కడుపులో పెట్టుకొని, వారిని కంటికి రెప్పలా కాపాడుతూ, వ్యవసాయ రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ,



మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత కరెంటు, 500 రూపాయలకు ఉచిత గ్యాస్ అందిస్తుందని, ఇంకా ప్రజల క్షేమ కొరకు ఎన్నో అభివృద్ధి పనులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని, ఈ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు మేము ఆకర్షితులమై సుదీర్ఘ ఆలోచనలు చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు మాకు చాలా సంతోషంగా ఉన్నదని, వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, మహిళా సోదరీమణులు, అన్నారు. కార్యక్రమంలో అనాసాగరం కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ మదర్ సాహెబ్, తుమ్మలపల్లి వెంకటనారాయణ, జోకుపర్తి వెంకటేశ్వర్లు, మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం ని బలోపేతం చేయాలి...

**- పాలేరు నియోజకవర్గ పరిశీలకులు మల్లెంపాటి అప్పారావు ,**

**- టిడిపి కన్వీనర్, కొండ బాల కరుణాకర్**

తిరుమలాయపాలెం మే 3 నిజం చెపుతాం న్యూస్,, తెలుగుదేశం ని మండలంలో ఆయా గ్రామాల్లో ప్రతి కార్యకర్త టిడిపి విస్తరణ కొరకు శక్తివంచ లేకుండా కృషి చేయాలని తెలుగుదేశం పాలేరు నియోజకవర్గ పరిశీలకులు మల్లెంపాటి అప్పారావు పాలేరు నియోజకవర్గ కన్వీనర్ కొండబాల కరుణాకర్ పిలుపునిచ్చారు తెలుగుదేశం సంస్థాగత ఎన్నికల ప్రక్రియ లో భాగంగా, రాష్ట్ర , జిల్లా ఆదేశానుసారం పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండల సర్వ సభ్య సమావేశం పిండిప్రోలు శివారు గ్రామం పాపాయగూడెం లో మండల అధ్యక్షులు నామ ప్రసాద్ స్వగృహం లో, శనివారం నిర్వహించబడినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాలేరు నియోజకవర్గ పరిశీలకులు మల్లెంపాటి అప్పారావు, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి కొండబాల కరుణాకర్ పాల్గొని గ్రామ కమిటీల ఎన్నికల విధివిధానాలను కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారు. అన్ని గ్రామాలలోని గ్రామ కమిటీల ఏర్పాటుకు తగు పేర్లను సేకరించడం జరిగింది. మండలం



లోని వివిధ స్థాయిల నాయకులు, కార్యకర్తలు, గ్రామ శాఖ అద్యక్ష కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో నామా ప్రసాద్ , కొలిశెట్టి భిక్షం కొప్పులవెంకట్రావు, మల్లెంపాటి లహరిన్ , పుసులూరి రమేష్ , గొర్రెపాటి క్రిష్ణమోహన్, నరాటి బాలక్రిష్ణ, కనుమర్లపూడి రమేష్ , ఉయ్యాల ఉపేందర్ , దడిదల రమేష్ వీరెల్లి శ్రావణ్ , సూర్యనారాయణ, వల్లపిన్ని మోహన్ రావు , రమావత్ భిక్షం గుంటి వెంకన్న అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు

## రోడ్డు ఆక్రమణలు,ట్రాఫిక్ సమస్యలపై అవగాహన కార్యక్రమం





**- మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు**

**- డిఎస్పి రవీందర్ రెడ్డి**

**- ఎమ్మార్వో ఇమ్మానుయేల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 3 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనం నందు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వారి నిర్వహిస్తున్న రోడ్డు ఆక్రమణలు,ట్రాఫిక్ సమస్యలుమణుగూరు ప్రధాన రహదారిని ఆక్రమించి వ్యాపారాలు చేయరాదని, ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని, పేపర్, క్లాత్ బ్యాగులు ప్రోత్సహించాలని అవగాహన కల్పిస్తున్న అంశాలపై మెయిన్ రోడ్డు లో వున్న వ్యాపారస్తులు మరియు చిరు వ్యాపారస్తు లకు అవగాహన నిర్వహిస్తున్న మున్సిపాలిటీ కమిషనర్, ఈ కార్యక్రమం లో తహసీల్దార్ ఇమ్మానియేల్, డీఎస్పీ రవీందర్ రెడ్డి , మణుగూరు చాంబర్ ఆఫ్ కామర్స్ దండా రాధాకృష్ణ దోసపాటి నాగేశ్వరావు బేతంచెర్ల వెంకటేశ్వర్లు వీర ముష్టి గోవర్ధన్ లక్ష్మీ స్టీల్ వాసు మరియు మున్సిపాలిటీ సిబ్బంది, వ్యాపారస్తులు చిరు వ్యాపారస్తులు తదితరులు

